నాణ్యమైన విత్తనాలతో అధిక దిగుబడులు

మాదారంలో మాట్లాడుతున్న శాస్త్రవేత్త శ్రీనివాస్ తదితరులు.

ఘట్‌కేసర్, జూన్ 6: నాణ్యమైన విత్తనాలతో అధిక దిగుబడులు సాధించవచ్చని ప్రొఫెసర్ జయశంకర్ అగ్రికల్చరల్ యూనివర్సిటీ ప్రొఫెసర్ డాక్టర్ శ్రీనివాస్ అన్నారు. ఘట్‌కేసర్ మున్సిపాలిటీ మాదారంలో శుక్రవారం జరిగిన రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు కార్యక్రమంలో డాక్టర్ శ్రీనివాస్ పాల్గొని మాట్లాడుతూ రైతులు రసాయన ఎరువుల వాడకాన్ని పూర్తిగా తగ్గించాలని అన్నారు. కార్యక్రమంలో ఏవో లావణ్య, ఏఈఓ జగదీశ్వర్, రైతులు యాదగిరి, జంగారెడ్డి, జనార్దన్ రెడ్డి, మైసయ్య, పోచయ్య తదితరులు పాల్గొన్నారు.

ఆరోగ్యరంగ అభివృద్ధిలో ఫార్మసిస్టులదే కీలక పాత్ర

సంస్కృతి ఇంజినీరింగ్ కళాశాలలో గ్రాడ్యుయేషన్ డేలో పాల్గొన్న అంజయ్య, కళాశాల యాజమాన్యం, విద్యార్థులు

ఘట్‌కేసర్, జూన్ 6: ఆరోగ్యరంగ అభివృద్ధిలో ఫార్మాసిస్టులదే కీలకపాత్ర అని కామినేని అకాడమీ ఆఫ్ మెడికల్ సైన్సెస్ రీసర్చ్ సెంటర్ సూపరిండెంట్ డాక్టర్ కనుసాలి అంజయ్య అన్నారు. ఘట్ కేసర్ మున్సిపాలిటీ పరిధిలోని సంస్కృతి కాలేజ్ ఆఫ్ ఫార్మసీలో శుక్రవారం గ్రాడ్యుయేషన్ డే వేడుకలు జరిగాయి. ఈ సందర్భంగా విద్యార్థులకు సర్టిఫికెట్లు అందజేశారు. కార్యక్రమంలో సంస్కృతి సంస్థల చైర్మన్ ఏవీ రమణ రెడ్డి, డైరెక్టర్ డాక్టర్ రామకాంత్ రెడ్డి, ప్రిన్సిపాల్ శ్రవణ్ కుమార్, అధ్యాపకులు, విద్యార్థులు, తల్లిదండ్రులు, సిబ్బంది పాల్గొన్నారు.

యువతి అదృశ్యం

బిందు(ఫైల్)

జవహర్‌నగర్,జూన్6: యువతి అదృశ్యమైంది. ఈ ఘటన జవహర్‌నగర్ పోలీస్‌స్టేషన్ పరిధి దమ్మాయిగూడలో చోటుచేసుకుంది. ఎస్‌హెచ్‌వో సైదయ్య కథనం ప్రకారం... దమ్మాయిగూడలోని సాయిబాబానగర్‌లో కటకొళ్ల శివరామకృష్ణ, భార్య, కుటుంబసభ్యులతో కలిసి నివసిస్తున్నారు. గతనెల 30న మెట్టుగూడలో బంధువుల వివాహానికి శివరామకృష్ణ కుటుంబసభ్యులతో హాజరై వచ్చారు. ఈ క్రమంలో తన కుమార్తె బిందు(17) బాత్‌రూమ్‌కు వెళ్ళి తిరిగిరాలేదు. దీంతో బిందు ఆచూకీ కోసం వెతికినా సమాచారం లభించలేదు. కుటుంబసభ్యులు శుక్రవారం పోలీసులకు ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

బక్రీద్‌ను భక్తిశ్రద్ధలతో జరుపుకోవాలి



కాప్రా ఈద్గామైదానంలో ఫ్లోరింగ్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి

కాప్రా,జూన్ 6: బక్రీద్ పండుగను ముస్లింలు భక్తిశ్రద్ధలతో జరుపుకోవాలని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అన్నారు. శుక్రవారం కాప్రా ఈద్గా మైదానంలో రూ.11 లక్షలతో చేపట్టిన ఫ్లోరింగ్ పనులు పూర్తికావడంతో ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి ముఖ్యఅతిథిగా విచ్చేసి, ఏఎస్‌రావునగర్ డివిజన్ కార్పొరేటర్ సింగిరెడ్డి శిరీషా సోమశేఖర్‌రెడ్డి, ఉప్పల్ బీఆర్ఎస్ మైనార్టీ సెల్ అధ్యక్షులు కాప్రాఈద్గాకమిటీ చైర్మన్ ఎం.కే.బద్రుద్దీన్, ముస్లిం మతపెద్దలు, బీఆర్ఎస్ నాయకులతో కలిసి ఫ్లోరింగ్ పనులను ప్రారంభించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ బక్రీద్ పండుగ సందర్భంగా ప్రత్యేక ప్రార్థనలు జరుపుకునేందుకు ఈద్గా వద్ద అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు తెలిపారు. ఈద్గాకమిటీ చైర్మన్ బద్రుద్దీన్ ఎమ్మెల్యే లక్ష్మారెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో హెచ్‌బికాలనీ కార్పొరేటర్ జే.ప్రభుదాస్, మాజీ కార్పొరేటర్ జి.శ్రీనివాస్‌రెడ్డి, బీఆర్ఎస్ నాయకులు సోమశేఖర్‌రెడ్డి, నవీన్‌గౌడ్, రహీం, ముస్లిం మతపెద్దలు, స్థానికులు పాల్గొన్నారు.

ఉదయం ఈద్ ప్రత్యేక ప్రార్థనలు

బక్రీద్ పండుగను పురస్కరించుకొని కాప్రా ఈద్గా మైదానంలో శనివారం ఉదయం 8.15లకు ఈద్ ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించనున్నట్లు ఈద్గాకమిటీ చైర్మన్ బద్రుద్దీన్ తెలిపారు. ముస్లింలు పెద్ద సంఖ్యలో ప్రత్యేక ప్రార్థనలకు హాజరు కావాలని కోరారు.

మల్లాపూర్, ఉప్పల్ నియోజకవర్గంలో దశల వారీగా అభివృద్ధి పనుల చేస్తామని ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అన్నారు. మీర్పేట్ హెచ్ బీ కాలనీ డివిజన్‌లోని తిరుమలనగర్ కాలనీలో శుక్రవారం రూ.18. 50లక్షలతో భూగర్భ డ్రైనేజీ నిర్మాణ పనులను కార్పొరేటర్ ప్రభుదాస్ మాజీ కార్పొరేటర్ జి శ్రీనివాస్ రెడ్డిలతో కలిసి ఎమ్మెల్యే ప్రారంభించారు. కార్యక్రమంలో వాటర్ వర్క్స్ డీజీఎం సతీష్, ఏఈ వేణుగోపాల్, కాలనీ అధ్యక్షుడు మల్లేష్ గౌడ్, వైస్ ప్రెసిడెంట్ చంద్రశేఖర్, శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి అమరేంద్ర బాబు, కోశాధికారి బీడీ దాస్, డివిజన్ బిఆర్ఎస్ మాజీ అధ్యక్షుడు ప్రవీణ్ కరిపే, జంపాల్ రెడ్డి పాల్గొన్నారు.

చర్లపల్లి: ఉప్పల్ నియోజకవర్గాన్ని ఆదర్శంగా తిర్చిదిద్దేందుకు కృషి చేస్తున్నామని ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి పేర్కొన్నారు. జీహెచ్ఎంసీ ఈస్ట్ జోనల్ కమిషనర్, ఐఏఎస్ హేమంత్ కేశవ్ పాటిల్‌ను ఉప్పల్

పలు అభివృద్ధి పనులను ప్రారంభించిన ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి

చర్లపల్లి: నిధులు మంజూరు చేయాలని కోరుతూ జీహెచ్ఎంసీ ఈస్ట్ జోనల్ కమిషనర్ హేమంత్ కేశవ్ పాటిల్‌కు వినతిపత్రం అందజేస్తున్న ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి తదితరులు

మల్లాపూర్: భూగర్భ డ్రైనేజీ పనులను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే బండారి

ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి కలిసి చర్లపల్లి డివిజన్ అభివృద్ధికి నిధులు కేటాయించాలని కోరుతూ వినతిపత్రం అందజేశారు. దీంతో జోనల్‌కమిషనర్ హేమంత్ కేశవ్ పాటిల్ సానుకూలంగా స్పందించారని ఆయన తెలిపారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకుడు తదితరులు మహేశ్‌గౌడ్ పాల్గొన్నారు.

పేదలకు మెరుగైన వైద్య సేవలు అందిస్తాం

లబ్ధిదారులకు చెక్కులు అందజేస్తున్న ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి

మల్కాజిగిరి, జూన్ 6 : పేదలకు మెరుగైన వైద్య సేవలు అందజేస్తామని ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి అన్నారు. శుక్రవారం బోయిన్‌పల్లిలోని క్యాంపు కార్యాలయంలో మచ్చ బొల్లారం డివిజన్‌కు చెందిన స్వప్న రెడ్డికి రూ. 8,500, నరేందర్ రూ. 60,000, లక్ష్మయ్య రూ. 60,000, సుక్సేన రూ. 25,000, అల్వాల్ డివిజన్‌కు చెందిన మల్లేష్ రూ. 60,000, అనితరూ.60,000, వెంకటాపురం డివిజన్‌కు చెందిన విగ్నేశ్వర్ రూ.60,000లు సీఎంఆర్ఎఫ్ చెక్కులను ఎమ్మెల్యే మర్రి అందజేశారు. కార్యక్రమంలో కార్పొరేటర్ శాంతి శ్రీనివాస్ రెడ్డి, బీఆర్ఎస్ నాయకులు అనిల్ కిశోర్, రమేష్, పరమేష్, పవన్ , ప్రశాంత్ రెడ్డి, రేవంత్ రెడ్డి, జావేద్ తదితరులు పాల్గొన్నారు.

గ్రామస్తులు సుభిక్షంగా ఉండాలి:ఎమ్మెల్యే మల్లారెడ్డి

అవుషాపూర్‌లో బొడ్రాయి ప్రతిష్ఠాపనలో పాల్గొని పూజలు చేస్తున్న ఎమ్మెల్యే మల్లారెడ్డి

ఘట్‌కేసర్, జూన్ 6: గ్రామస్తులు సుభిక్షంగా ఉండేందుకు బొడ్రాయి ప్రతిష్ఠాపన ఎంత గానో దోహదపడుతుందని మేడ్చల్ ఎమ్మెల్యే, మాజీ మంత్రి చామకూర మల్లారెడ్డి అన్నారు. ఘట్‌కేసర్ మున్సిపాలిటీ అవుషాపూర్‌లో శుక్రవారం జరిగిన బొడ్రాయి ప్రతిష్ఠాపన కార్యక్రమంలో మాజీ మంత్రి, ఎమ్మెల్యే మల్లారెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి, పీర్జాదిగూడ మాజీ మేయర్ జక్క వెంకట్ రెడ్డి, మాజీ జడ్పీటీసీ మంద సంజీవరెడ్డి, మున్సిపల్ బీఆర్ఎస్ అధ్యక్షుడు బండారి శ్రీనివాస్ గౌడ్, మండల బీఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి పన్నాల కొండల్ రెడ్డి, మాజీ వార్డు సభ్యులు, నాయకులు, కార్యకర్తలు, గ్రామ ప్రజలు, మహిళలు పాల్గొన్నారు.

కీసర:కీసరలోని స్నేహకాలనీ వద్ద మారియమ్మ ఆలయంలో విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే మల్లారెడ్డి ముఖ్యఅతిథిగా విచ్చేశారు. అనంతరం ఆలయ నిర్వాహకులు ఎమ్మెల్యేను ఘనంగా సత్కరించారు. కీసర ఎంపీటీసీ బెలిదే రమేశ్‌గుప్త అన్నదానం చేశారు. కార్యక్రమంలో సీఐ శ్రీనివాస్, ఎస్సై వెంకటేశ్, పలువురు పాల్గొన్నారు.

మున్సిపల్ కార్మికుల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ

పారిశుధ్య కార్మికులకు అందుతున్న వైద్య సేవలను పరిశీలిస్తున్న కమిషనర్ శైలజ

బోడుప్పల్,జూన్ 6: మున్సిపల్ కార్మికుల ఆరోగ్య సంరక్షణపై ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నట్లు బోడుప్పల్ మున్సిపల్ కమిషనర్ శైలజ తెలిపారు. ప్రభుత్వం నిర్వహిస్తున్న 100 రోజుల ప్రణాళికలో భాగంగా మున్సిపల్ కార్మికులకు ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశామన్నారు. ఈ మేరకు ప్రతి ఆరు నెలలకు ఒకసారి మెడికల్ క్యాంపు నిర్వహించి పూర్తి ఆరోగ్య పరీక్షలు నిర్వహించనున్నట్లు ఆమె వెల్లడించారు. ఆర్‌బీఎం దవాఖాన సహకారంతో మూడు రోజులపాటు ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసి వైద్య సేవలు అందించామని ఆమె తెలిపారు. కార్యక్రమములో జిల్లా వైద్యరోగ్య అధికారి ఉమా గౌడ్, సత్యవతి, ఎన్.సి.డి.అధికారి మల్లిశ్వరి గారు, మాజీ డిప్యూటీ మేయర్ ప్రవంతి కిశోర్ గౌడ్, డీఈ చిరంజీవులు, పి.ఎచ్.సి. వైద్య అధికారి డాక్టర్ ప్రణీత్ , డాక్టర్ వైశాలి, ఆర్‌బీఎమ్ దవాఖాన మేనేజింగ్ డైరెక్టర్ సుధాకర్ రెడ్డి, మేనేజర్ ప్రవీణ్, ఎస్ఐ. నారాయణ రెడ్డి, ఆర్ఐ శ్రీనివాస్‌రెడ్డి, సంగీత ,వార్డుఆఫీసర్స్, సిబ్బంది, మెడికల్ సిబ్బంది, వైద్యులు, మేనేజర్ భాస్కర్ రావు, సిబ్బంది పాల్గొన్నారు.

ఎమ్మెల్యే మల్లారెడ్డి బక్రీద్ శుభాకాంక్షలు

మేడ్చల్, జూన్ 6 : మేడ్చల్ నియోజకవర్గ ముస్లిం సోదర సోదరీమణులకు మాజీ మంత్రి, మేడ్చల్ ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి బక్రీద్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ మేరకు ఒక ప్రకటన విడుదల చేస్తూ త్యాగనిరతికి మారుపేరుగా నిలిచే ఈ పవిత్ర పర్వదినాన్ని భక్తి శ్రద్ధలతో వేడుకగా జరుపుకోవాలని కోరారు.

అక్రమంగా రసాయన వ్యర్థాలను తరలిస్తున్న ట్యాంకర్ పట్టివేత

మేడ్చల్, జూన్ 6: అక్రమంగా రసాయన వ్యర్థాలను తరలిస్తున్న ట్యాంకర్‌ను ఎస్సోటీ పోలీసులు పట్టుకున్నారు.

విశ్వసనీయ సమాచారం మేరకు ఎస్సోటీ పోలీసులు మేడ్చల్ పోలీస్‌స్టేషన్ పరిధిలో అక్రమంగా ప్రమాదకర రసాయన వ్యర్థాలను తరలిస్తున్న ట్యాంకర్ పట్టివేతకు శుక్రవారం నిఘా పెట్టారు. మేడ్చల్ మీదుగా వెళ్తున్న వ్యర్థాల ట్యాంకర్‌ను ఎస్సోటీ పోలీసులు పట్టుకొని, కాలుష్య నియంత్రణ బోర్డు అధికారులకు అప్పగించారు. ఈ మేరకు కేసు నమోదు చేశారు.

లారీ డ్రైవర్లకు కనీస వేతనాలు అమలు చేయాలి

చర్లపల్లి బీపీసీఎల్ పరిశ్రమ ఎదుట చేపట్టిన నిరసనలో పాల్గొన్న యూనియన్ నాయకులు

చర్లపల్లి, జూన్ 6: ఆయిల్ సెక్టార్ బీపీసీఎల్ లారీ ట్యాంకర్లపై పనిచేస్తున్న లారీ డ్రైవర్లకు కనీస వేతనాలు అమలు చేయాలని సీఐటీయూ రాష్ట్ర కార్యదర్శి చంద్రశేఖర్ పేర్కొన్నారు. చర్లపల్లి డివిజన్ పారిశ్రామికవాడ ఫేజ్3లోని బీపీసీఎల్ పరిశ్రమ వద్ద శుక్రవారం నిర్వహిస్తున్న లారీ డ్రైవర్ల నిరసనలకు సీఐటీయూ రాష్ట్ర నాయకుడు గణేశ్‌తో కలిసి ఆయన మద్దతు పలికారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లారీ డ్రైవర్లు, కార్మికులు ఐకమత్యంగా పోరాడి తమ హక్కులను సాధించుకోవాలన్నారు. యూనియన్ స్థాపించడంతో కార్మికుల హక్కులు, చట్టాల ప్రయోజనాలులభిస్తాయన్నారు.సీఐటీ యూ రాష్ట్ర కమిటి సభ్యుడు శ్రీనివాసులు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన కొత్త లేబర్ కోడ్లు, ట్రాన్స్‌పోర్టు బిల్లుతో కార్మిక హక్కులు హరించబడుతాయన్నారు.ఈ సందర్భంగా 94మంది కార్మికులు సీఐటీయూ యూనియన్‌లో చేరారు. ఈ కార్యక్రమంలో యూనియన్ ప్రధాన కార్యదర్శి అశోక్, ఉపాధ్యక్షులు షరీఫ్, మల్లేశ్, సంయుక్త కార్యదర్శులు అంజి, నాగస్వామి, రాజిరెడ్డి, కోశాధికారి కేశవ, సభ్యులు మహేశ్, గంగాధర్, రాజు, కుమార్, స్వామి, నాగేందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మూడు నెలల బియ్యానికి ముప్పతిప్పలు

పోచారం,జూన్6: ప్రభుత్వం సరఫరా చేస్తున్న మూడు నెలల రేషన్ బియ్యం కోసం లబ్ధిదారులు తీవ్ర అవస్థలకు గురువుతున్నారు. పోచారం మున్సిపాలిటీలో అన్నోజిగూడ,ఇస్మాయిల్‌ఖాన్‌గూడ,యంనంపేట్, నారపల్లి,కొర్రెముల 2,వెంకటాపుంర,ప్రతాపసింగారం, కాచివానిసింగారం, పోచారం ,ఆర్.జీకే.తెనుగుగూడెం మొత్తం 12రేషన్ దుఖానాలు ఉన్నాయి. ప్రభుత్వం నిర్ణయంతో స్థానిక రేషన్ వినియోగదారులు గత వారం రోజులుగా రేషన్ బియ్యం తీసుకునేందుకు తీవ్ర అవస్థలు పడుతున్నారు. మూడు నెలల కోటా ఒకే సారి విడుదల చేయడంతో బయోమెట్రిక్ మిషన్‌లో మూడు తంబులు వేయాల్సి ఉండడంతో రేషన్ దుఖానదారులు,ఇటు కార్డు దారులు ఇబ్బందులు పడుతున్నారు. ఒకే సారి మూడు తంబులు పెట్టాల్సి రావడంతో బయోమెట్రిక్ మిషన్లు ఒక్కోసారి పనిచేయక పోవడంతో కార్డుదారులు గ్రామాలలో గంటల తరబడి ఎండలో నిలబడాల్సి వస్తుంది. మూడు నెలల బియ్యం ఒకేసారి ఇవ్వడంతో రోజువారి కూలీలు పనులకు వెళ్ళకుండా బియ్యం కోసం బారులు తీరాల్సి వస్తుంది. బయోమెట్రిక్ మిషన్లు సరిగ్గా పని చేయక పోవడంతో రోజుకు కొద్దమంది కార్డుదారులకే మాత్రమే బియ్యం సరఫరా అవుతున్నాయి. దీంతో కార్డుదారులు రేషన్ దుఖానం ఓపెన్ చేయకముందే లైన్లు కట్టి ఉంటున్నారు.అధికారులు రేషన్ దుఖానాలను పరిశీలించి బయోమెట్రిక్ మిషన్లు సరైన విధంగా పనిచేసేలా చర్యలు తీసుకోవాలని వినియోగదారులు కోరుతున్నారు.

పోచారం మున్సిపాలిటీ కొర్రెముల గ్రామంలో రేషన్ దుకాణం వద్ద రేషన్ బియ్యం కోసం పడిగాపులు కాస్తున్న వినియోగదారులు

ఉరేసుకొని యువకుడు ఆత్మహత్య

పోచారం: పోచారం పోలీస్టేషన్ పరిధిలోని నారపల్లిలో చెట్టుకు ఉరేసుకొని వ్యక్తి ఆత్మహత్య చేసుకున్న ఘటన శుక్రవారం జరిగింది. పోలీసులు కథనం ప్రకారం.. అనూప్ (29) అనే వ్యక్తి కుంటుంబ సభ్యులతో కలిసి ఉపాధి కోసం నారపల్లికి వచ్చి నివాసం ఉంటున్నాడు. శుక్రవారం భార్యతో గొడవపడి చెట్టుకు ఉరేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడు.పోచారం పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నారు.

దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలి



మూడుచింతలపల్లి మండలం జగన్‌గూడ గ్రామంలో నిర్వహించిన సదస్సులో రైతులతో మాట్లాడుతున్న కలెక్టర్ గౌతమ్ పొట్రు

మేడ్చల్, జూన్ 6 : రైతులు భూ సమస్యపై సమర్పించిన దరఖాస్తులను వెసువెంటనే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ గౌతమ్ పొట్రు అధికారులను ఆదేశించారు. రెవెన్యూ సదస్సులో భాగంగా శుక్రవారం కలెక్టర్ మూడుచింతలపల్లి మండలం జగన్‌గూడ గ్రామంలో నిర్వహించిన సదస్సులో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన రైతులతో ముఖాముఖి మాట్లాడి, వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. రెవెన్యూ సదస్సులో దరఖాస్తు చేసుకునేందుకు వచ్చిన వారి దరఖాస్తులను కలెక్టరు నేరుగా పరిశీలించి, సమాధానాలు ఇచ్చారు. భూ భారతి చట్టంపై అవగాహన కల్పించి, రైతుల సందేహాలను నివృత్తి చేశారు. రైతులు అందించిన దరఖాస్తులను, సిబ్బంది పనితీరును పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. అర్జీలు సమర్పించేందుకు వచ్చే వారికి ఇబ్బందులు తలెత్తకుండా చూడాలన్నారు. భూ సంబంధిత సమస్యలు ఉన్న వారు నిర్ణీత ప్రొఫార్మాలో దరఖాస్తు చేసుకునేలా సహకారం అందించాలని హెల్ప్ డెస్క్ సిబ్బందిని ఆదేశించారు. దరఖాస్తుల సత్వర పరిష్కారానికి అనువుగా ఉన్న వాటిని తహసీల్దార్ దృష్టికి తెచ్చి, అప్పటికప్పుడే పరిష్కారం జరిగేలా మూడాలన్నారు.రెవెన్యూ సదస్సులను రైతులు, ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ హితవు పలికారు.అనంతరం నర్సంపల్లిలో నిర్వహిస్తున్న రెవెన్యూ సదస్సును కూడా పరిశీలించి కలెక్టరు సంబంధిత అధికారులకు పలు సూచనలు అందించారు. ఈ సదస్సులో ఆర్డీవో ఉపేందర్ రెడ్డి, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ నర్సింహులు, తహసీల్దార్ వెంకట నర్సింహారెడ్డి, రెవెన్యూ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

భూసమస్యలను పరిష్కారానికే రెవెన్యూ సదస్సులు కలెక్టర్ గౌతమ్ పొట్రు ఆదేశం

అవుషాపూర్ ఫిర్యాదులు స్వీకరిస్తున్న తహసీల్దార్ డీఎస్ రజిని

ఘట్‌కేసర్: భూ సమస్యలను పరిష్కారానికే భూభారతి చట్టంపై అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నట్లు ఘట్‌కేసర్ తహసీల్దార్ డీఎస్‌రజిని తెలిపారు. ఘట్‌కేసర్ మండల పరిధి అవుషాపూర్ లో ఏర్పాటు చేసిన భూభారతి చట్టంపై అవగాహన సదస్సులో ఆమె పాల్గొని ఫిర్యాదులను స్వీకరిం చారు. ఎవరికైనా భూ సమస్యలు ఉండి పరిష్కారం కాకుండా ఉంటే సదస్సు దృష్టికి తీసుకొస్తే పరిష్కరిస్తామని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ చైర్ పర్సన్ పావనీ జంగయ్య యాదవ్, మాజీ కౌన్సిలర్ మల్లేష్, నాయకులు వేమనరెడ్డి, వెంకట్ రెడ్డి, జంగయ్య, సందీప్ రెడ్డి, చిన్న యాదవ్, అధికారులు, రైతులు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

రెవెన్యూ సదస్సులో 9 అర్జీలు

పోచారం: పోచారం మున్సిపాలిటీ కాచివాని సింగారంలో శుక్రవారం జరిగిన రెవెన్యూ సదస్సులో 9 అర్జీలు అందినట్లు తహసీల్దార్ డీఎస్.రజిని తెలిపారు. అధికారులు కొన్ని అప్పటికప్పుడు పరిష్కరించగా, మరి కొన్ని దరఖాస్తు చేసుకోవల్సిందిగా సూచించారు.

మల్లాపూర్ డివిజన్ అభివృద్ధే ధ్యేయం

కాలనీవాసులను సమస్యలు అడిగి తెలుసుకుంటున్న కార్పొరేటర్ పన్నాల దేవేందర్ రెడ్డి

మల్లాపూర్, జూన్ 6 : మల్లాపూర్ డివిజన్ నెహ్రూనగర్‌లో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని కార్పొరేటర్ దేవేందర్ రెడ్డిని కాలనీవాసులు కోరారు. ఈ సందర్భంగా ఆయన శుక్రవారం జలమండలి ఇంజినీరింగ్ అధికారులతో కలిసి నెహ్రూ నగర్ కాలనీలో పర్యటించారు. ముఖ్యంగా భూగర్భ డ్రైనేజీ సమస్య, సీసీ రోడ్ల అభివృద్ధి, శ్మశాన వాటికలో పలు అభివృద్ధి పనులు, మహిళల కోసం మహిళా భవన్ నిర్మాణానికి స్థానికులు వినతిపత్రాన్ని అందజేశారు.ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ తన దృష్టికి వచ్చిన సమస్యలు త్వరితగతిన పరిష్కారం చేస్తానని కాలనీ వాసులకు హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో జలమండలి డీజీఎం సతీష్, ఇంజనీరింగ్ డీఈ రూప, నాయకులు పీఆర్. ప్రవీణ్, చంద్రశేఖర్, రామాంజనేయులు, రమణ, రఘు, తదితరులు పాల్గొన్నారు.

నందనవనం పార్కులో ప్రభుత్వ సూచిక బోర్డు ధ్వంసం

సూచిక బోర్డును ధ్వంసం చేసిన దుండగులు

జవహర్‌నగర్,జూన్ 6: ప్రభుత్వ స్థలాల్లో సూచిక బోర్డులకు రక్షణే లేకుండా పోయింది. జవహర్‌నగర్ కార్పొరేషన్‌లోని సర్వే నెం. 510లో నందనవనం పార్కులో రెవెన్యూ యంత్రాంగం గతనెల 22న ప్రభుత్వ సూచిక బోర్డును ఏర్పాటు చేశారు. నందనవనం పార్కును కబ్జాచేయాలని యత్నిస్తున్న కబ్జాదారులు రాత్రికిరాత్రే బోర్డును ధ్వంసం చేసి కిందపడేసి వెళ్ళారు. పార్కు స్థలం ప్రభుత్వానిదే అంటూ రెవెన్యూ అధికారులు బోర్డులు పెట్టిన రక్షణే కరవైందంటూ కాలనీవాసులు తీవ్ర అసహనం వ్యక్తం చేస్తున్నారు. కబ్జాదారుల చెర నుంచి పార్కును కాపాడి సూచిక బోర్డులను ఏర్పాటు చేసి ప్రజలకు వినియోగమయ్యేలా చర్యలు చేపట్టాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు.

జీనోమ్ వ్యాలీలో ప్లాస్టిక్ సేకరణ డ్రైవ్

మేడ్చల్, జూన్ 6: ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా జీనోమ్ వ్యాలీలో ఉన్న జీవీ డిస్కవరీ సెంటర్స్ (ఆర్ ఎక్స్ ప్రొపెల్లెంట్) నుంచి పెద్దమ్మ ఆలయం వరకు ప్లాస్టిక్ సేకరణ డ్రైవ్‌ను నిర్వహించారు. కోహన్స్, సువెన్ బృందాలు కూడా డ్రైవ్‌లో చురుకుగా పాల్గొని, ప్లాస్టిక్‌ను సేకరించారు. ఈ సందర్భంగా కంపెనీల ప్రతినిధులు మాట్లాడుతూ ఒకసారి ఉపయోగించే ప్లాస్టిక్‌పై నిషేధాన్ని అమలు చేయడానికి,రీసైక్లింగ్ కోసం సమర్థవంతమైన వ్యవస్థను ఏర్పాటు చేయడానికి ప్రభుత్వంతో కలిసి పనిచేయడానికి సిద్ధంగా ఉన్నామన్నారు.

బడీడు పిల్లలను బడిలో చేర్పించాలి

కీసరలోని స్నేహకాలనీ వద్ద విద్యార్థులతో కలిసి మాట్లాడుతున్న జిల్లా విద్యాధికారి విజయకుమారి

మేడ్చల్ మున్సిపాలిటీ అత్వెల్లిలో బడిబాటలో పాల్గొన్న నాయకులు, ఉపాధ్యాయులు

కీసర, జూన్ 6: బడీడు పిల్లలను బడిలో చేర్పించాల్సిన బాధ్యత మనందరిపై ఉందని జిల్లా విద్యాధికారి విజయకుమారి సూచించారు. జయశంకర్‌సార్ బడిబాట కార్యక్రమాన్ని శుక్రవారం కీసరలో జిల్లా విద్యాధికారి విజయకుమారి ప్రారంభించారు.ఈ సందర్భంగా జిల్లా విద్యాధికారి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాల్లో నాణ్యమైన అందిస్తున్నామన్నారు. ప్రతి తల్లిదండ్రులందరు మీ పిల్లలందరిని ప్రభుత్వ పాఠశాల్లోనే చేర్పించాలని సూచించారు. కార్యక్రమంలో ఎంఈవో జమదగ్ని,పలువురు పాల్గొన్నారు.

మేడ్చల్: ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య లభిస్తుందని, ప్రజలు వినియోగించుకోవాలని మాజీ జడ్పీటీసీ శైలజాహరినాథ్, నాయకుడు నారెడ్డి నందారెడ్డి అన్నారు. మేడ్చల్ మున్సిపాలిటీ అత్వెల్లి లో శుక్రవారం బడిబాట కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు, నాయకులు ఇంటింటికి తిరిగి కరపత్రాలను పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో నాయకులు, గ్రామస్తులు,ఉధ్యాయులు నవీన్, వసీం, శ్రీనివాస్ , రీతు, రంగారావు, ప్రభాకర్, స్వరూపరాణి, సోనీ, మంజుల, హరీష్, అనిత తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థి ఆత్మహత్య

సాయిరాం(ఫైల్)

పీర్జాదిగూడ జూన్ 6: అనుమానాస్పద స్థితిలో ఓ విద్యార్థి ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడిన సంఘటన మేడిపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం .... జనగామ జిల్లా ఘనపూర్ మండలం లింగాల గ్రామానికి చెందిన పోమ వెంకటేష్ కుమారుడు సాయిరాం(22) నగరంలోని రామంతపూర్‌లో ఓ ప్రైవేటు కళాశాలలో ఎంబీఏ మొదటి సంవత్సరం చదువుకుంటూ పీర్జాదిగూడ ఉప్పల్ డిపో సమీపంలో ఓ గదిని అద్దెకు తీసుకుని ఉంటున్నాడు. ఈనెల 1వ తేదీన తన స్వగ్రామం వెళ్లి కళాశాల ఫీజు కట్టాలని చెప్పి తండ్రి వద్ద నుంచి రూ.34వేలు తీసుకొని గురువారం రాత్రి తిరిగి ఉప్పల్ డిపో వద్ద